స్వామితో కలసి కథల - నాటికల రచన, భారత ప్రభుత్వం ప్రకటించిన 'ఇండియన్ డ్రామా' అనే గ్రంథంలో తెలుగు నాటకాన్ని గురించి వ్రాశారు. (1955 లో ప్రకటితం). తెలుగు ఏకాంక నాటికలు (1957 లో మద్రాసువారు ప్రకటించిన) సంపాదకులు. తెనాలివారు 1960 లో ప్రకటించిన 'A short History of Telugu Literature' అన్నే గ్రంథానికి సంపాదకులు, 'Limitations of Diarchy as a First Step Towards Representative Government' (1927 లో ప్రకటితం.) అముద్రిత రచన : History of Indians in South Africa.

**25. యస్వీ. జోగారావు (యస్వీ)**

వయస్సు : 34 సం॥లు. ఉపన్యాసకుడు, తెలుగు శాఖ, నాటకశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, వాల్తేరు. ముద్రితాలు: ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర, సప్తతంతువు (వ్యాసాలు) పంచ కల్యాణి (కావ్యసంపుటి). ఉపనిషత్తు (కావ్యసంపుటి) అప్సరస గేయనృత్య నాటికలు, సువర్ణ శృంఖల (కథానికలు), మధుర మాధవం (నాటికలు); అముద్రితాలు: చోమోలుంగ్మా - నవల. బృహత్సంహిత (అనువాదం), The tradition of the people's theatre of the Andhras; అమెరికా సాహిత్యం (అనువాదం.)

**26. ఓరుగంటి రామచంద్రయ్య (రామచంద్ర కౌండిన్య)**

వయస్సు : 50 సం॥లు; చరిత్ర రాజకీయ శాస్త్ర శాఖలకు అధిపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు; చిరునామా : 3/11 సిరిపురం క్వార్టర్సు వాల్తేరు. ముద్రితాలు: శ్రీరమణ స్మరణ (పద్యాలు); శ్రీరమణలహరి (సంస్కృతమునకు తెనుగు), తెనుగు మీరా (హిందీనుండి గేయ అనువాదం); గంగాలహరి (సంస్కృతమునుండి తెలుగు); అముద్రితాలు : శ్రీ వివేకానంద పద్య మంజరి (ఇంగ్లీషు నుండి) ; రాగరోచి (ముక్తకములు); ఆంధ్రాది (చారిత్ర కోపన్యాసములు - వచనం)

**27. కొర్లపాటి శ్రీరామమూర్తి (కొర్లపాటి)**

వయస్సు : 33 సం॥లు. ఉపన్యాసకుడు, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు. ముద్రితాలు: చిత్రశాల (చారిత్రక నవల), గుడిగోపురము (కథల సంపుటి); వీణ (కథలసంపుటి), వివిధ పత్రికలలో కథలు, సారస్వత వ్యాసాలు; అముద్రితాలు : 1. తెలుగు వచనము, 2. సమత (నాటకము); 3. నటన (నాటకము), 4. ఏకాంకికలు.

**28. సి. నారాయణరెడ్డి**

వయస్సు : 32 సం॥లు; ఆంధ్రోపన్యాసకులు నిజాం కళాశాల. హైదరాబాదు; ప్రస్తుత చిరునామా : c/o శంకరిని మినన్స్ క్లినిక్, 40-ఎగ్మూర్ హైరోడ్, మద్రాసు-8; ముద్రితాలు : నాగార్జునసాగరం, కర్పూర వసంతరాయలు, విశ్వనాథనాయుడు, వెన్నెలవాడ, దివ్వెల మువ్వలు, రామప్ప, నారాయణరెడ్డి గేయాలు; అముద్రితాలు : ఆధునికాంధ్ర కవిత్వములో సంప్రదాయములు, ప్రయోగములు (పి.హెచ్.డి. థీసిస్)

**29. భూషణ్ బాబు**

వయస్సు : 35 సం॥లు. ఉపాధ్యాయుడు, పోతవరం (పోస్టు), వయా అమ్మనబ్రోలు గుంటూరు, జిల్లా. ముద్రితాలు : ధర్మదీక్ష, స్వతంత్ర భేరి, అశాంతి, అమృతహస్తం (నాటకములు); ధన్యజీవి, స్వర్గసందేశం, సంకెళ్ళు, కర్తవ్యం, ఉరిత్రాడు (నాటికలు), మేలిముసుగు-కథలు; అముద్రితాలు : అమృతహృదయం (నవల) మరికొన్ని నాటకములు,